# 2020 నవరాత్రులలో స్పాన్సర్స్ పొందే బెనిఫిట్స్

1. మొదట అక్షయంగా దైవానుగ్రహము లభించును.

2. భారత దేశంలోని అమూల్యమైన శ్రీ లలితాంబికా దేవి మహా శక్తి పీఠంలో – వేకువ జరిగే అభిషేకానికి, మీ పేరు, నక్షత్రం, మీ కుటుంబ సభ్యుల పేర్లు మీద సంకల్పము దేవీ సన్నిధిలో జరగడం కన్న గొప్ప అదృష్టం మరొకటి నవరాత్రుల వంటి పవిత్ర దినాలలో ఏముంటుంది? అభిషేకానంతరం గర్భాలయంలో, అలంకారముల సేవ, గర్భ గుడిలోనే, శ్రీ దేవీ ఖడ్గ మాల, శ్రీ లలితా సహస్ర నామాల సుగంధ కుంకుమార్చన, మరియు గర్భాలయములో, 1001 కమలాలతో దేవికి, ప్రత్యేక సహస్రనామార్చన జరుగును. పిదప, ఆలయంలో దేవికి అనేక నైవేద్యాలు, తాంబూలాలు, వస్త్ర సమర్పణలు, వింజామర, రాజోపచార సేవలు జరుగును. దాని తర్వాత, మరలా ఇదే కార్యక్రమము శ్రీ దేవీ మందిరంలో – అభిషేక మూర్తులు, శ్రీ లక్ష్మి, శ్రీ సరస్వతీ, శ్రీ లలితాంబికా దేవీ లకు, మరలా అభిషేకాలు అమ్మ గారు చేయుదురు. శ్రీ రుద్రాభిషేకం, శ్రీ గణేశ అభిషేకాలు, అలంకారాలు, కమలార్చనలు, మహా

నైవేద్య నివేదనలు, తాంబూల సేవలు, సమస్త మహా రాజోపచార, వేదోపచార పూజలు, రుద్ర వాద్యములతో, అద్భుత హారతుల సేవలు, ½ గంట సేపు హారతి సేవలు జరుగును. పిదప,వేద పండితులు, పై కార్యక్రమము లన్నియు జరుగుతున్నంత సేపు వేద పఠనము గంభీర మధురంగ సాగిపోతూ ఉంటుంది. చివరగా, అందరికీ వేదాశీస్సులు, ప్రత్యేకంగా, 10 రోజులు ఈ కార్య భారం స్వీకరించిన వారికి మంత్రాక్షితలు ప్రసాదింపబడును. ఇది ఉదయం. 9 గం. వరకు జరిగే సుప్రభాత కార్యక్రమము. ప్రభాత వేళలో నవరాత్రి పరమ పవిత్ర దినాలలో, మీకు మీ కుటుంబ సభ్యులకు, క్షేమం, ధైర్యం, శక్తీ, లక్ష్మీ కటాక్షం కోసం, జీవితం లో అన్ని విజయాలు సాధించుట కోసం, శ్రీ లలితా దేవి నుండి మీకు అపార శక్తీ, అనుగ్రహం లభిస్తుంది. మీకు ప్రాతః కాల ప్రసాదం ఇక్కడ ఇవ్వబడుతుంది. ఉదయం ఆలయంలో సమర్పింపబడిన వెణ్ పొంగల్, స్వీట్ పొంగలి, పంచామృతం, కేసరి బాత్, ఇలాటి ప్రసాదములు, అమ్మవారికి అబిషేకం చేసిన కస్తూరి పసుపు ముద్ద, కుంకుమ, చందనం, శ్రీ రుద్రార్చన చేసిన, విబూది ప్రసాదం ఇవ్వబడును. దీనితో సుప్రభాత సేవ సంపూర్ణమగును.

## ఉదయం 9.30 నుండి – 1.30 వరకు వర్ణింపతరముగాని

## అద్భుత వైదిక శాస్త్రోక్త రీతి హోమాలు

సుసంస్కారవంతులైన వేద పండితుల చేత, కల్పోక్త రీతిలో జరిగే హోమాలు, సర్వ శ్రేష్టమై, మానవులకు వెంటనే ఫలితం ప్రసాదిస్తాయి. అలాంటి వేద పండితులు, ఘనాపాఠీల చేత, అమ్మగారి ఆధ్వర్యంలో ఈ విశేష హోమాలు జరుగును. ఈ విశేష హోమాలలో, మొదట, శ్రీ గణేశ 1001 మోదుకల హోమము, 1001 తామర పువ్వులతో, శ్రీ లలితా దేవి సహస్ర నామ హోమము, శ్రీ నవగ్రహ శాంతి హోమము, శ్రీ సూర్య గ్రహ positive పవర్ కోసం శ్రీ అరుణ సూక్త హోమము మరియు శృంగేరి నుంచి వచ్చి వేద పండితుల చేత శ్రీ చండీ సప్త శతీ, రుద్రవాద్య సహితముగా, అద్భుత హోమము జరుగును. ఈ హోమాలన్నింటి యందూ సేవాకర్తలకు ప్రత్యేక సంకల్పములు, మీ నామ నక్షత్రముల పైన జరిపింప బడును. **“యజ్ఞ సందర్భము తో సేవా కర్తలు అందుకొనే వేదాశీర్వాదములు పరమ శక్తి వంతమై ఎన్నో కష్టములు, అరిష్టములు, నక్షత్ర, గ్రహ దోషములు నశించును.”**

శ్రీ రుద్ర హోమాలలో వాడే, బిల్వ పత్రాలు, బిల్వ సమిధలు, బిల్వ ఫలములతో చేయబడిన పాయసం, నవ ధాన్యాలు, నువ్వులు, వడ్లు, స్వచ్ఛమైన దేశీయ ఆవు నేయి తో జరిగే ఈ హోమాలు, మీకు, మీ

కుటుంబములో మీ ప్రియమైన పిల్లలకు, కార్య సిద్ధి, అభివృద్ధిని, వంశ వృద్ధితో పాటు, గొప్ప ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్తుంది. నవగ్రహ బాధల పరిహారం చేస్తుంది.

## శ్రీ బాలా త్రిపుర సుందరీ మహా పూజ: సువర్ణ కమల వాహన సేవ:

ప్రతి రోజూ సాయంకాలం 5 గం. శ్రీ లలితాంబికా దేవి శక్తి పీఠంలో, శ్రీ దేవికి, ఘుమ ఘుమ లాడే మొగిలి పువ్వుల కుంకుమతో, కస్తూరి పసుపు, కుంకుమార్చన, విశేషంగా కోటి అర్చన జరుగుతుంది. దీనిలో సైతం, సేవా కర్త నామ, నక్షత్రంపై, కుటుంబ సభ్యుల పై మరలా సంకల్పం జరుగుతుంది. అనేక సార్లు వారికి సంకల్పాలు జరుగుతాయి. శ్రీ దేవీ సుందరమైన పట్టు పావడా, సువర్ణ ఆభరణాలు ధరించి, సువర్ణ కమల వాహనంలో కూర్చొని, మహా పూజలందుకుంటుంది. ఈ గొప్ప అలంకార దేవి, రుద్ర వాద్య సేవ, ధూప, దీప, నైవేద్య, అనేక వందల దీపాల హారతుల సమర్పణ తో, చివరగా, మేరు హారతులు శంఖా నాదాలతో సమర్పింపబడును. వేద పారాయణ, అష్టావధాన సేవలో అన్ని వేదాల పారాయణములు, రాజోపచార పూజలు జరుగును. వేద పండితుల ఆశీర్వాదములతో, మహా మంగళ హారతితో కార్యక్రమము

పూర్తి యగును. ఈ సంవత్సరము 600 సం. క్రితం సంభవించిన, సూర్యుడు సింహరాశిలో, బుధుడు కన్యారాశిలో, గురు ధనుస్సు రాశిలో, శని మకర రాశిలో, కుజుడు మేష రాశిలో, చంద్రుడు కర్కాటక రాశిలో తమ స్వంత గృహాలలో కూర్చుంటున్నారు. ఇది 600 సం. క్రితం సంభవించిన గ్రహముల కలయిక, ఈ september 13 వ తేది, ఉదయం, 10.27 కి ప్రారంభం కాబోవుచున్నవి. 6 గ్రహాలు తమ స్వంత ఇళ్ళలో,కూర్చోనబోవుచున్నవి. దీని వలన శుక్ర గ్రహం, తన స్వంత ఇంట్లో లేడు. పరాయి ఇంట్లో ఉన్నాడు. శుక్రుడు, తులా, వృషభ రాశికి చెందినది శుక్ర తార. దీని వలన, కుజ, రాహువులు ముఖాముఖి అవుతున్నారు. ఈ చెడు ఫలితాలు, ఒక సంవత్సరము వరకు, మనుష్యుల మీద ప్రభావం చూపించ బోవు చున్నది. కనుక, వెంటనే, దీనికి, నవరాత్రులలో ప్రత్యేక హోమాలు చేసి వెంటనే, ఈ సకల దోషాలు, అరిష్టాలు, నశింప చేసుకొనుటకు ప్రత్యేక యజ్ఞములు చేయబడుచున్నవి.

## <u>నవరాత్రి 10 దినములలో – నిత్య హోమములు – ప్రత్యేకమైన హోమములు:</u>

600 సం. తర్వాత 6 గ్రహాలు, తమ స్వంత గృహాలలో లాక్ డౌన్ లో, మనుష్యులు ఎలా ఉండి పోయారో, అలాగ ఉండ బోవుచున్నవి.

రాహువు- కుజ గ్రహాలు రెండూ ముఖాముఖి అవుతున్నవి. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని, అందరికీ, శుభాలు కలగాలని కోరుతూ,

**17th October: శని వారం- పాడ్యమి**

**చిత్త నక్షత్రం: 2.21.వరకున్నది.**

**స్వాతి నక్షత్రం: 2.22 ప్రారంభమగును.**

ఈ రెండు నక్షత్రముల వారికి, ఈ దినం హోమములో పాల్గొన్న చాలా దోషములు తగ్గును. శుక్ర తార వీరికి బలం ఇవ్వనందున, శ్రీ రుద్ర హోమం, చండీ హోమాలు అన్నీ శుభాలు అనుగ్రహించును.

1. శ్రీ సహస్ర మోదుక లక్ష్మీ గణపతి హోమము
2. శ్రీ నవగ్రహ శాంతి కై ప్రత్యేక హోమము

నవగ్రహ సమిధలు, నవధాన్యాలు ఆవు పాలలో నానబెట్టి, వడగట్టి దానితో హోమము చేసిన గ్రహ దోషాల వల్ల శాంతి లభించును.

3. శ్రీ చండికా పరమేశ్వరి శ్రీ చండీ హోమము- చాలా ప్రత్యేకమైన 700 పౌండ్ల స్వీటు పొంగలి, 1001 తామర కమలాలు, ప్రత్యేక సమిధలు, బిల్వ పత్రాలు, క్షీర తర్పణములు, మంత్ర పారాయణము చేయబడి, పరమ శాస్త్రోక్త రీతిలో న భూతో న భవిష్యతి అన్నట్టిదీ  హోమము. తప్పక అద్భుత పలితం ఇచ్చే హోమం శ్రీ చండీ హోమము. దీని వలన 'అష్ట కష్టాలు నశించును. శ్రీ లక్ష్మీ కటాక్షం లభించును.

## 18 వ తేది - ఆదివారం. విదియ -

## స్వాతి నక్షత్రం – 12.41 వరకు,

## విశాఖ నక్షత్రం – 12.42 నుండి వస్తుంది.

ఈ దినం, స్వాతి నక్షత్రం, విశాఖ నక్షత్రం వారికి శ్రీ చండీ హోమం, శ్రీ రుద్ర హోమం, సకల దోషాలు నశింప చేస్తాయి.

1. శ్రీ గణపతికి – 1001 మోదుక హోమం
2. శ్రీ రుద్ర హోమం
3. శ్రీ చండీ హోమము
4. శ్రీ ఆయుష్య హోమము – అపమృత్యువు దోషం తొలగి, అకాల మృత్యువులు, భయంకర క్రానిక్ వ్యాధుల బారిన పడకుండా రక్షించుటకు, ఆయువు దీర్ఘ కాలం ఆరోగ్యంగా, తేజోవంతమైన జీవితం గడిపేందుకు ఆచరించు హోమము, శ్రీ ఆయుష్ హోమము. 27 నక్షత్రములలో జన్మించిన ప్రతివారూ తప్పక, తమ తమ దీర్ఘాయువు కొరకు చేసుకోవలసిన అతి ముఖ్య హోమము. ఇదియే ఈ 2 వ దిన ప్రత్యేక హోమము. ఈ దినం హోమానంతరం శ్రీ చంద్ర ప్రభ వాహనం పై శ్రీ కాంచీ కామాక్షీ దేవి ఆశీనురాలై మహా పూజ అందుకొంటున్నది. శ్రీ కామాక్షి దేవి పూజ సర్వాభీష్ట సిద్ధినొసగును. ధూప దీప నైవేద్య రుద్ర వాద్య సహిత మహిమోపేత పూజ జరుగును. ఈ రూపంలో దేవిని

దర్శించిన వారికి, అన్ని రకముల కోరికలు తప్పక నెరవేరును. సాయంకాలం 5.40 ని. శ్రీ లలితా సహస్ర నామాలతో గర్భ గుడిలో కమలార్చనలు, అభిషేకం జరిగే దేవీ 3 మూర్తులు, సుగంధ కుంకుమ తో కోటి కుంకుమార్చన జరుగును. శ్రీ మాతను సమస్త షోడచోపచార, రాజోపచార, కల్పోక్త రీతిని అనేక పూజలు జరుగును. ఈ పూజ వలన సర్వ కార్య సిద్ధి, సర్వ అభీష్ట సిద్ధి కలుగును. అన్నీ కష్టాలు, కన్నీళ్ళు, మనో వేదనలు, కరిగించి వేసి, చల్లని చంద్రుని పండు వెన్నెల వంటి జగదంబ సర్వ కోర్కెలు నేరవేర్చును. పిదప వేద మంత్రాలలో “అష్టావధాన సేవ” జరుగును. 7.30 గం. రాత్రికి. గర్భాలయంలో, ఎన్నో వందల దీపాలతో హారతులు, యావద్భారత దేశంలో ఇలాగ హారతి ఎక్కడా జరగదని ప్రజలందరూ కొనియాడే మంగళ హారతులు, ఎన్నెన్నో హారతులు, జరుగుతాయి. ఈ హారతులు శాస్త్రోక్త రీతిలో ఉండే ప్రాచీన కాలపు, సనాతన ధర్మ హారతులు. ఈ హారతుల దర్శనం, లోపల చీకటి తొలగి,హృదయం వెలుగు తో నిండి పోతుంది. దీపాల హారతులలో శ్రీ లలితాంబిక శక్తి పీఠంలో, కోటి కాంతులతో వెలిగి పోతూ ఉంటుంది. తర్వాత, వేదోక్త మంత్ర పఠనం, మంత్ర పుష్ప సమర్పణమనే రాజోపచారాలు, ఈ సేవానంతరం; ‘లాలీ ‘లాలీ’ సేవ – ఏకాంత సేవ 9.00 గం. రాత్రి జరుగును. తర్వాత, బాణా సంచాల మెరుపులు, మంగళ

వాద్యాలతో శ్రీ ఉత్సవము ఒక వంక, మరి ఒక వంక సాంస్కృతిక కార్యక్రమాలు, నాట్యాలు, సంగీత సేవలు, జరుగును. ఈ దినము 6 గం. శ్రీ తులా సంక్రమణ చంద్రోదయము. తలకావేరీ పవిత్ర శారద నవరాత్రి స్నానాలు ప్రారంభం అగును. ఇక ఇప్పటి నుండి 2021 జనవరి లో 13 వరకు మాఘ మాసము యొక్క చివరి దినం వరకు ఉదయం కాలంలో, పరమ పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ కాలంలో, నక్షత్రాల కాంతి తో నదీ జలాలు శక్తి వంతమై, ఆ కాంతి తో నిండి ఉంటాయి. ఈ నదీ జల స్నానాలతో, శరీరం నూతన నక్షత్ర శక్తి జలం ద్వారా శరీరం లో ప్రవేశించి, శరీరము శక్తి వంతమగును.

**19 వ తేది. సోమవారం- తదియ:**

**విశాఖ నక్షత్రం – ఉ. 10.54 ని. ఉంటుంది. తర్వాత,**

**అనురాధ నక్షత్రం – ఉ. 10.55 ని. ప్రారంభమవుతుంది.**

శ్రీ మహా గణపతి, సహస్ర మోదుక హోమం - 1001

శ్రీ రుద్ర హోమము

శ్రీ లలితా సహస్ర నామాల హోమము – 1001 కమలాలతో

Note: సోమవారం: అరుణాచల శ్రీ శివ దక్షిణా మూర్తి స్వామి మూల మంత్ర ప్రత్యేక సోమవార హోమము. దీని వలన అపార గురు బలం లభిస్తుంది. సప్త గ్రహాలలో, అన్ని గ్రహాల బలం ఎంతో అవసరం, తక్కిన 6

గ్రహాలు 100% బాగున్నా, గురువు బలం లేనిచో, ఆ తక్కిన 6 గ్రహాల అనుగ్రహం జల్లెడలో పాలధారల వలె కారిపోతుంది. ఈ గురు బలం ప్రత్యేక సోమవారం, ఉదయం ప్రత్యేక హోమము జరుగుతుంది. ఇది అత్యంత శక్తివంతమై, జీవిత గతినే, తప్పక మార్చివేయును. సమస్త గురు సంబంధ దోషములు తొలగును. అధికారము, గౌరవము, మర్యాద కలుగును. ధనము, పదవి, సంపదలు కలసి వచ్చును. మనః శాంతి కల్గును. అన్ని పనులలో అభివృద్ధి కల్గును. మూడవ వ రోజు చేయు ప్రత్యేక హోమము- "**గురుబల శ్రీ గురు దక్షిణా మూర్తి శివ హోమం ప్రత్యేకము**".

ఈ దినం, విశాఖ నక్షత్రం,అనురాధా నక్షత్రాల వారికి, ఈ దినం హోమాలు వారికి చాలా శుభం, అభివృద్ధి కలిగిస్తాయి. వారి దోషాలు నిర్మూలనమై, క్రొత్త జీవితం ప్రారంభమగును. నవరాత్రులలో, చేసే ఏ హోమమైనా 1000 రెట్లు ఫలితం ప్రసాదించును. శ్రీ రాజ రాజేశ్వరీ దేవి అలంకారం- సూర్యప్రభపై ఆశీనురాలై మహా పూజలందుకొనును. ధూప దీప నైవేద్య, రుద్ర వాద్యాలతో మహా వైభవోపేతముగా, సకల మానవాళి రక్షణకు, విశ్వంలో వ్యాధుల నిర్మూలనకు, జరుగు శ్రేష్ఠ పూజ, శ్రీ రాజరాజేశ్వరీ దేవి నవరాత్రి పూజ – సాయంకాలం అష్టావధాన సేవలు, ఆలయంలో

మహా మంగళ వైభవోపేత హారతి సేవలు, ఏకాంత సేవలు, పిదప, సంగీత, నాట్య సేవలు జగదంబకు జరుగును.

## 20 వ తేది – మంగళ వారము . చవితి:

**అనూరాధా నక్షత్రం – ఉ. 9.36 వరకు.**

**జ్యేష్ఠ నక్షత్రం - ఉ. 9.37 నుండి ఈ దినం పూర్తిగ.**

Note: మంగళ వారము – కుజ గ్రహము నకు సంబంధించినది. మేష రాశికి, వృశ్చిక రాశికి, అధిపతి కుజ గ్రహము. దీనినే మంగళ గ్రహము అంటారు. ఈ ప్లానెట్ రక్త వర్ణం గల ప్లానెట్. ఈ సం. కుజుడు, మీన రాశిలో ఉన్నప్పుడు ప్రపంచంలో, అనేక దేశాలలో వరదలు, తుఫాన్లు, జల గండాలు, అనేక జల సంబంధమైన మృత్యువులు వచ్చాయి. ఈ సంవత్సరము, 4 కాల సర్ప దోషాలు వచ్చాయి. 2021 సం. మరి 3 కాల సర్ప దోషములు రాబోవుచున్నవి. ఈ కుజ గ్రహ శాంతికి, శ్రీ సుబ్రమణ్య ఆరాధన సర్వ శ్రేష్ఠ మైనది.

ఈ దినము:

1. శ్రీ మహా గణపతి – 1001 మోదుక హోమము, గరిక, బిల్వ, వెలగ పండ్ల గుజ్జు, ఆవు నేయి హోమము.
2. శ్రీ రుద్ర హోమము
3. శ్రీ చండీ హోమము

4. శ్రీ సుబ్రమణ్య ప్రత్యేక హోమము, కుజ దోష నివారణకు

మహా పూర్ణాహుతి, మంగళ హారతి; విశ్వ శాంతికై శాంతి మంత్ర పఠనములు, వేదిక్ ప్రార్ధనలతో పై కార్యక్రమము సంపూర్ణమగును.

5. సా. 4 గం|| శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవి, ముత్యాల పందిరి వాహనములో, ఆశీనురాలై మహా పూజ అందుకొంటుంది. విశేష నైవేద్య సమర్పణలు, అన్న బలి సమర్పణలు, ఈ పూజ వర్ణనా తీతమైన సర్వోత్కృష్టమైనదై, సమస్త మానవులు, అన్నం, ఆహారం, ప్రసాదించమని కోరుతూ చేయు పూజ. వైదిక మంత్రాలతో జరిగే ఈ పూజ వలన, విశ్వానికి ఆహారం లభించును. ఒక మానవుడు తాను జన్మించిన దినం నుండి, తన పూర్తి జీవిత కాలం, ప్రతి రోజు కొందరు 3 పూటలు, కొందరు 4 సార్లు, కొందరు 5 సార్లు, ఇలా నిరంతరం ఆహారం సేవిస్తూనే ఉంటారు. ఇలా ఒక్క మనిషినే తీసుకుంటే, ఆ ఒక్క వ్యక్తి తన జీవితంలో ఎంత ఆహారం ఇలాగ తీసుకున్నది లెక్కలు వేస్తే, తల తిరిగి పోతుంది. అయితే,సమస్త ప్రపంచంలో, ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే తల్లి శ్రీ అన్నపూర్ణ తల్లి. ఈ కోటాను కోట్ల మంది, ఎన్నో యుగయుగాల నుండి పోషిస్తున్న, శ్రీ అన్నపూర్ణమ్మ తల్లి, వంటశాల ఎంత పెద్దదో!! ఆ తల్లి మనస్సు మరి ఇంక ఎంతో పెద్దదో ఊహించలేము. మనుష్యులకే కాక సకల జంతువులు, పశు, పక్షులకు, క్రిమి కీటకాలకు, జల

జంతువులకు, వృక్షాలకు, సకల ప్రాణి కోట్ల కంతటికీ, ఆహారం పెట్టే తల్లిని కొలిచే దినం ఇది. ఇది ప్రగాఢ కృతజ్ఞత సూచిస్తూ చేసే పూజ. వైదిక సాంప్రదాయంలో ప్రకృతికి, దీనులకు మేలు చేసిన ప్రతి వారిని దైవం గా భావించి పూజించే సాంప్రదాయంలో ఇది ప్రధానమైనది. ఈ మహా పూజను దర్శించిన జన్మమే ధన్యము.

కుజ గ్రహం వలన సంభవింప బోవు కష్టాలకు శాంతి ప్రసాదించమని ప్రత్యేక శాంతి హోమాలు, ప్రత్యేక శాంతి పూజలు మరియు మంత్ర పుష్ప సమయంలో కేవలం విశ్వంలో, శాంతికి, మానవులకి అనారోగ్యాలు, తగ్గి, ఆయువు – ఆరోగ్యం కోసమే, ప్రత్యేక శాంతి మంత్రాలు, ధన సమృద్ధి కోసం, మానవ ఉత్తమ మార్గాన సాగుట కోసము, ప్రత్యేకమైన విశ్వ శాంతి ప్రార్ధనలు వైదిక మంత్రాలలో ఉన్న, అమూల్యమైనవి ఈ సమయంలో ప్రత్యేకంగా చేయబడును. అవి తప్పక ఫలితం ప్రసాదించును.

## 21 వ తేదీ – బుధ వారం – శుద్ధ పంచమి.

### జ్యేష్ఠ నక్షత్రం ఉ. 8.19 ని. వరకున్నది, పిదప

### మూలా నక్షత్రం ఉ. 8.20 ని. ప్రారంభమగును.

ఈ దినం ఉపాంగ శ్రీ లలితాంబికా విశేష వ్రత దినం. మరియు, మూలా నక్షత్రం ఈ దినం ఉదయం నుండి ఉన్నందున, శ్రీ సరస్వతీ హోమము,

మూలా నక్షత్ర సమయంలోనే జరుగును. మరియు నవగ్రహా, 27 నక్షత్రాలు శాంతి కొరకు, వాని positive శక్తిని గ్రహించే బీజ మంత్రాలతో గొప్ప హోమం జరుగుతుంది. 27 నక్షత్రముల వారు అందరూ, మూలా నక్షత్ర సమయంలో నక్షత్ర శాంతి చేసుకున్న ఎన్నో రాబోవు అరిష్టములు, రాబోవు దోషముల వల్ల కలుగు బాధలు దరి చేరక తొలగి పోవును. శ్రీ సరస్వతి పూజ నాడు ప్రతి సంవత్సరము సమస్త భారత దేశములో, నవగ్రహా శాంతి పూజలు, 27 నక్షత్రములకు, శాంతి పూజలు తప్పక అందరూ చేసుకొంటారు. దీని పైన నమ్మకము ఉన్న వారు చేసుకొన్న సకల శుభములు, వారికి శుభములై శాంతి నిచ్చును.

ఈ 5 వ దినం ప్రత్యేక హోమాలు, శ్రీ 27 నక్షత్రముల ప్రధాన హోమము, నవగ్రహముల కొరకు, ప్రత్యేక హెర్బల్ సమిధలు,1008 రకాల ఓషధులు కలిపి, సమిధల పొడి, గుగ్గిలములు, దశాంగములు, అనేక పుష్పములు, ఆకుల పొడరు విశేష మూలికల ద్రవ్యాలతో, స్వచ్ఛమైన గోమాత నేయి తో జరిగే హోమాలు ఇక్కడ మాత్రమే చూస్తాము. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, వన మూలికలు 1సం. అంతా కష్ట పడి సేకరించిన వానితో హోమాలు జరుగుతాయి. మద్యాహ్నం. 1.30 పూర్ణాహుతి అయిపోతుంది. అపుడు ప్రపంచంలో, అనారోగ్యాలు, క్షోభలు, అశాంతులు, ప్రమాదాలు, అరిష్టాలు, జల గండాలు, అగ్ని గండాలు,

తగ్గించాలని, దారిద్ర్య బాధలు తొలగించమని శ్రీ దేవిని వేడుకుంటూ, సామాన్యులందరికీ, సర్వ శుభ పరంపరలు వర్షించమని ప్రార్ధించ బడుతుంది. సకల మానవ జాతి, శాంతి, క్షేమాలతో, వ్యాధులూ, బాధలూ తొలగి, సుసంపన్న మానవాళిగ వర్ధిల్లాలని ఎన్నో వైదిక శాంతి ప్రార్ధనలు జరుగును. ఇలా జరుగుతున్న ఈ విశ్వ శాంతి ప్రార్ధనలు, అద్భుతంగ, స్వరయుక్తంగ, మధురాతి మధురంగా ఉండును. సంస్కృతం అర్ధమైన వారికి యజ్ఞ కార్యక్రమము, ఒక అమృతపు నదిలో తేలుతున్నట్టు అనుభూతి నిస్తుంది.

---

ఉదయాన్నే - పంచమి - ప్రారంభమై, మద్యాహ్నం 2.48. పంచమి పూర్తి అయి, షష్టి వచ్చింది. ఇది శ్రీ శాకంబరీ దేవి అలంకారమునకు తగిన తిధి.

ఈ దినం 4 గం. పెద్ద శేష వాహనము పైన శ్రీ శాకంబరీ దేవికి అలంకారం. అనేక రకముల కాయ కూరల లో అలంకారము, జగదంబకు, ఒక మహా పూజ విశేషంగా జరుగును. ధూప దీప నివేదనలు, అనేక జంబీర ఫలములు, కూష్మాండములు, నివేదించబడును. దేవిపై పుష్ప వర్షము కురిపింతురు; ఎన్నో రకాల వేల దీపాల హారతులు సమర్పింతురు. మేరు హారతులు స్వీకరించి, సంతుష్ట అయిన భగవతి, జగత్తులకు, “అన్నీ” వరాలు సకాలంలో అందిస్తుంది. బోరును మారుమ్రోగు వేద

మంత్రాల హోరుతో గరుడాచల పర్వతాలు, మారుమ్రోగుతుంటాయి. మంగళ వాద్యాలతో, రుద్ర వాద్యాల ఘోషలతో కణ్వారణ్యాలు పులకరిస్తుంటాయి. వేద మంత్రాలకు, యజ్ఞములు తన ఒడిలో జరుగుతున్నందుకు భూమాత పులకరిస్తుంది. జగదంబా, మా కన్నీరు తొలగించమని ఎన్నెన్నో వేద మంత్రాల ప్రార్ధనలు, విశ్వం కి, పశు పక్షులకు, జంతువులకు, నదులకు, భూమికి, మానవులకి, శాంతి నివ్వమని కోరే మంత్రాలు, అనంతంగా ఉన్నవి వేదంలో. ఈ కార్యక్రమమునకు ప్రత్యేకంగా విచ్చేసిన ఘనాపాఠీలు, ఈ మంత్ర నాదాలతో విశ్వరాజ్ఞిని, విశ్వశాంతిని ప్రసాదించమని కోరుతారు.

---

**22. గురువారం – షష్టి – పగలు- 1.13 వరకు,**

**సప్తమీ సరస్వతీ మహా పూజా దినము.**

**శ్రీ సరస్వతీ దేవి మూలా నక్షత్రం - ఉ.7.21 వరకే. తర్వాత**

**పూర్వాషాడ నక్షత్రం - ఉ.7.22 కు ప్రారంభమవుతుంది.**

ఉదయం – శ్రీ మహా సరస్వతీ దేవికి, 'మహా పూజ' జరుగుతుంది. శ్వేత కమలాలతో శ్రీ మహా సరస్వతీ దేవి హోమం జరుగుతుంది. వేదాల మాత శ్రీ సరస్వతీ దేవికి, వేద మంత్రాలతో, అనేక హోమాలు జరుగుతాయి. శ్రీ సరస్వతీ సూక్త హోమము, శ్రీ సరస్వతీ మూల మంత్ర హోమము, శ్రీ

రామ తారక హోమము, శ్రీ ఆంజనేయ మూల మంత్ర హోమము జరుగును.

శ్రీ గణేశ 1001 మోదుక హోమము

శ్రీ రుద్ర హోమము

శ్రీ చండీ హోమము – ఇవన్నీ పూర్తి అయిన పిదప 1.30 కి మహా పూర్ణాహుతి జరుగును.

**అక్టోబరు 23 వ తేది. పవిత్ర శుక్రవారం**

**తిధి - సప్తమీ – పగలు- 12.02 వరకు,**

**తర్వాత తిధి అష్టమి- 12.03 నుండి ఈ రోజంతా ఉన్నది.**

**నక్షత్రం – పూర్వాషాడ - ఉ.6.44 వరకు**

**తర్వాత ఉత్తరాషాడ నక్షత్రం వస్తున్నది.**

శ్రీ దుర్గాష్టమి: మహా శక్తి వంతమైన దినము.

1. శ్రీ లలితా దేవి 1008 కమలాల శ్రీ లలితా హోమము
2. శ్రీ రుద్ర హోమము
3. శ్రీ చండీ హోమ ప్రత్యేక దినము, శ్రీ దుర్గాష్టమి

4. శ్రీ విశ్వ శాంతి కై ప్రత్యేక హోమాలు

---

**ఈ దినం ప్రత్యేక హోమము – శ్రీ శక్తి గణపతి లక్ష మోదుక హోమము**

---

ఈ లక్ష మోదుకల లో శ్రీ గణేశుని సేవించటం పరమాద్భుతమైన హోమము. విశ్వంలో, కరోనా నివారణకు, జరుగుతున్న విశ్వశాంతి మహా హోమమిది. ఆర్ధిక మాంద్యం నశించి, విశ్వంలో తిరిగి ఐశ్వర్యం నిండాలని సంకల్పం చేసిన గొప్ప హోమమిది. మానవుల కున్న అశాంతి కరిగిపోయి, విశ్వంలో శాంతి విరాజిల్లాలని చేసే సర్వ శ్రేష్ఠ హోమమే శ్రీ గణేశ హోమము.

---

24th october శని వారం, అష్టమి ఉ. 11-17 వరకున్నది. పిదప మహానవమి 11-18 ని.ప్రారంభమగుచున్నది. ఈ దినం ఉత్తరాషాడ నక్షత్రం ఉ. 6.33 వరకున్నది. పిదప, శ్రవణా నక్షత్రం ప్రారంభమగుచున్నది. అష్టమి, నవమిలతో కలసిన ఈ యోగంలో శ్రవణా నక్షత్ర యోగం కలసి, ఒక మహా యోగం కలుగుచున్నది.

ఈ దినము, శని వారము – శ్రవణా నక్షత్ర యోగం వచ్చినదనగా, గొప్ప అదృష్ట యోగం పట్టిందందని అర్ధం. ఈ దినము నవ రాత్రులలో, అత్యంత ముఖ్యమైన, దినము. శ్రీ లలితాంబికాను, దేవీ ఆశీస్సులు కోసం, 3 కోట్ల

దేవతలు నిరీక్షిస్తుంటారు. **"ఈ దినం" ప్రత్యేకమైన పూజ "శ్రీ మహా యాగ క్రమంలో" ఈ పూజ దర్శనార్థం** సకల దైవ శక్తులు ఉవ్విళ్ళూరుతుంటాయి. ఇది అందరికీ మంచి జరగాలని, మొదటి సారిగ అందరి కోసం జరుగుచున్నది. నవరాత్రులలో, 9 వ దినము, అత్యంత ముఖ్యాతి ముఖ్యమైన దినము. ఈ సృష్టిలో, ఏ ప్రాణి అయినా పంచ భూతాలు, 27 నక్షత్రాలు, నవ గ్రహాలలో, కనెక్ట్ అయి ఉంటారు. పూర్వ జన్మ కర్మల ఫలాల వలన ఎంతో తీవ్ర కష్టాలు, దారిద్ర్య బాధ అనుభవిస్తున్నా, దానికి, నవరాత్రులలో, ప్రత్యేకంగా శ్రీ సరస్వతి పూజా సప్తమి, శ్రీ దుర్గాష్టమి, శ్రీ మహార్నవమి, శ్రీ విజయ దశమి నాడు, శ్రీ దేవిని పూజిస్తే, ఎంతో కష్టం శాంతించి, అనుకూల ఫలితాలు ఇస్తుంది. మనిషి కున్న కష్టాల రాతను, సాధనతో, సంకల్ప శక్తి తో, శ్రీ దేవీకృపతో, మార్చుకొని కొత్త జీవితంనకు స్వాగతం పలకగలరు.

## "ఎలాంటి తలరాత నైనా మార్చేది – దుర్గాష్టమి, మహార్నవమి శ్రీ దేవి పూజ:

శ్రీ దేవి శక్తి పీఠం లో – శ్రీ చక్ర మహా పూజ, అద్భుతాలు చేస్తుంది. అనంత రహస్యమైన శక్తుల భండాగారం, శ్రీ దేవికి గృహం – శ్రీ చక్రం. ఈ శ్రీ చక్రం, శుభ ముహూర్తంలో, వేద పండితులతో మంత్ర శక్తి తో శ్రీ దేవిని ఆవాహన చేసి, పూజించబడినది. ఇందులో, 9 ఆవరణలు ఉంటాయి. ఈ

శ్రీ చక్రమును 'భక్తుల కోసం' పూజించినట్లు అయినచో, 3 కోట్ల 50 లక్షల తీర్థాలలో, పవిత్ర స్నానం చేసిన ఫలితం లభిస్తుంది. ఈ దినం చేయు **శ్రీ చక్ర నవావరణ పూజ**, ఋణ విమోచనకు, దారిద్ర్య ధ్వంసమునకు అభివృద్ధి కొరకు, ఉపయోగపడుతుంది. విద్యలోనూ, జీవితంలో అత్యున్నత అభివృద్ధి నిచ్చేది ఈ నాటి శ్రీ చక్ర పూజ.

## మహా దశమి శ్రీ విజయదశమి పర్వ దినం.

దేశమంతా ప్రభాత కాలంలో అందరూ ఒక సూర్యుని దర్శిస్తారు. కానీ శ్రీ పెనుశిల క్షేత్రంలో, అక్కడున్నవారు ఇద్దరు సూర్యులను దర్శిస్తారు. అపార బ్రహ్మ వర్చస్సుతో వెలిగిపోయే శ్రీ అమ్మ వదనం ఆ రెండవ సూర్యుడు.

ఈ దినం, 'అమ్మ' జన్మ దినోత్సవము – తెలిసినా, తెలియకున్నా, దేవీ భక్తులు ఈ పర్వ దినం విశేషంగా జరుపు కుంటున్నారు. ఈ దినం ప్రత్యేకత, చతుష్షష్టి కోటి యోగినీ దేవతల పూజ జరుగును. మరియు, శ్రీ తార నుండి శ్రీ షోడశి దేవి వరకు, జరిగే ఈ పూజ ఈ దినము పరమ పవిత్రమినదే కాదు, ఎంతో ఎంతో ప్రత్యేక మైనది. భక్తులందరి క్షేమం, ఈసారి ఈ ప్రత్యేక పూజ జరుగుచున్నది. అనంత శక్తుల భాండాగారం, అఖండ దీపం, సకల మానవుల అరిష్టాలు, తొలగించేందుకు, ప్రతి ఒక్కరి క్షేమం కోసం, నవరాత్రులలో, మొదటి సారి జరుగును. శ్రీ విజయ

దశమికి శ్రీ లలితాంబికా దేవికి, పసుపు, కుంకుమలు, సారె, లక్ష గాజుల మహోత్సవం జరుగుతుంది.

విజయదశమికి – శ్రీ అపరాజితా దేవి విజయ ముహూర్త ప్రత్యేక పూజ. శ్రీ చండీ హోమానికి ఈ దినం – <u>'మహా పూర్ణాహుతి'</u> జరుగును. ఎన్నో ఎన్నో వన మూలికల పొడులు, ఎన్నో పుష్పాల పొడులు, ఓషధీ యుక్తములైన, వేర్లు, బెరడులు, ఎండిన వనమూలికల పండ్లు, ఆకులు, పువ్వులు, ఇలాగ, 10 రోజుల శ్రీ చండీ హోమమునకు, చివరి దినం మహా పూర్ణాహుతిలో, అనేక ద్రవ్యాలు సమర్పించటం వలన, సమస్త భూమండలం, మీద, వైరస్ లు, బ్యాక్టీరియాలు నశించేందుకు, ఎంతో ఖరీదయిన స్వచ్ఛమైన ఆవు నేయి, హోమము నందు,సమర్పించుట వలన, మేఘ మండలము, భూమి పైన అనేక క్రిములు వాతావరణ కాలుష్యము నశించును. ఎవరి నుద్దేశించి, సంకల్పము చేసి, హోమము, జరుగునో, వారికి చాలా మానసిక బరువు తగ్గి, అపారమైన శక్తీ, శాంతీ కలుగును. సూర్యుని లోని మచ్చలను నయం చేసే అనేక ఓషదులు, ఈ యజ్ఞం లో విశేషంగా, వాడబడుచున్నది. నవగ్రహాలకు సంబంధించిన, ఓషధులతో హోమం చేయుట వలన, నవగ్రహ, శుభ శక్తి తప్పక, ఈ యాగం చేయుట వలన కలుగుచున్నది. కుటుంబ వ్యవస్థ, మానవునికి బలం ఇస్తుంది. ఒక మనిషికే కాదు, ప్రతి ఒక్కరికీ, సకల మానవ జాతికి

ఎంతో ధైర్యం, ఎంతో బలం ఇస్తుంది. 'నేను ఒంటరి వ్యక్తిని – నాకు ఎవ్వరూ లేరు' అనే బాధ మానవునికి కలిగితే, అది, వ్యక్తినీ, దేశాన్నీ, ప్రపంచాన్నీ, ఒంటరితనపు నిరుత్సాహంతో పూర్తిగ కూల్చి వేస్తుంది. ఇవన్నీ తొలగించేందుకు, ప్రధానంగా, ఈ నవరాత్రి వ్రతం – ప్రపంచ శాంతికి, సకల మానవులకు ఆరోగ్యం కొరకు, సుఖ శాంతులకు, ఆర్థిక ప్రగతి కొరకు, విశ్వ ప్రగతి కోసం, ఈ నవరాత్రి వ్రతం, అంకితం చేయబడినది. శ్రీ మణి ద్వీప శక్తి పీఠం – నిరంతరం శాస్త్రోక్త వేద రీతిలో, విశ్వ శాంతి కోసం కృషి చేస్తున్నది. శ్రీ మణి ద్వీప మహా సంస్థానం – మీది; మీ అందరిది. మీరందరూ ముందు, నిలచి, ఇంకా ఎన్నో విశ్వ శాంతి ఉన్నత కార్యక్రమములు, చేసేందుకు, మీ ప్రోత్సాహం అందించాలి

మన అమ్మ కరుణామయి జన్మ దినం – విజయ దశమి.

మనందరికీ పుణ్య దినం – పర్వ దినం.

శ్రీ మణి ద్వీప శక్తి పీఠం

శ్రీ పెనుశిల క్షేత్రం

సౌత్ ఇండియా,

భారత దేశము.

